# పెళ్లి

కనకయ్య పెద్దకూతురు బూసమ్మ పెల్లి ఆరేత్తిరికి. ముూర్తం సానా పొద్దు పోయినాకయింది. సుట్టాల్జనంతో కిటకిట లాడ్తుంది పెల్లి పెదేశమంతా. సీకటెక్కువవుతున్న కొద్దీ ఏపనినా తెరిపిన పడక కనకయ్యా, పెల్లాం పార్వతమ్మా, కాత్తె ఆరీర్ని బతిమలాడుకుంటా పన్లు తొందరగా కావాలంటా, ఆ గుంపున గలిబిలిగా తిరుగుతా ముక్కుకు సీదరబట్ట యీయనా, గొంతు బొంగురుబోయి బరకనబడ్తా, దరబరమంటా ఆయిడా, సొంతపనికి మల్లెనే సాయపడ్తా ఎడాపెడా, ఆడా మగా తెలవకుండా కల్తీనబడ్తా, బతిమాలించుకుండ పనిమంతులూ, ఎవ్వరిమాటారికి అరదం కాకండా గుంపుమయాన గెడ్డొచ్చిపడ్డ కాకుల కీసరబాసరకు మల్లే 'యీ గంగాలా లాడబెట్టు. ఆసాప లందుకో. సన్నాయి కర్రోళ్ల సంగతోరికి పట్టదేం? సూడండి పెల్లికూతురు రేడుందో? మొదులీ కనకయ్య కర్రానాడేం?' అంటా పనిమంతులు సుతులెట్టి సీనారేకులు పెలపెల్లాడిత్తా సూర్పిడ సేత్తుండారు పెల్లి పెదేశమంతా.

ఆ సందట్లో పిల్లసంచుకు ఎంత సెర్రలేగటానికి యీలుండా, కనకయ్య తమ్ముడు బుగ్గమీసాల రత్తయ్య, యీ సంచు నోకంటకనిపెడ్తా, ఆ అందిన సెవినీ, యీ యీంగావుండ యీపునూ సవరదీత్తా ఆడీడా మసలటంలో, కాత్తె పనిజనానికి పెదగావుంటూ ఒచ్చారు కుర్రకారు.

కనకయ్య సిన్నకూతురు నాగరత్తీ, సాకున పెరిగిన మేనల్లుడు కాంతం, యింత సందట్లోనూ, అనుకుండ పెకారం సేహితంగా జోడు సీలకండా, సొంతింటి సందరబమవటంలో, రత్తయ్య పోకడ గమనిత్తానే గంగాలా వాయిత్తుండారు సాటుసాట్న. ఓ రవిలుబం డాటేనా, గుర్రపుసారీలేనా, కొబ్బరాకుల టుపాస్కులేనా,—ఆతప్పెట్లజోలి దేనికో! ఆళ్ళు కాత్తా సూసి, తా టోలుత్తామంటా—ఓ గెంతులేనా, ఓతంబాలాటేనా, ఆడ్తా ఆడ్తా, 'యీక్' మని పేరంటాల ఎంకటసుబ్బమ్మమీన యిరుసుకు పడ్డాడు కాంతం. సేతిలో వుండ పొసుపు పల్లెన్ని ఆయిడ, తనమీనా సిందకొట్టుకుంటా, 'మాయదారి సచ్చినోడా! యాడ దాపరించావురా మిడతలాగ!'— ఇంకా సుబ్బమ్మ సగమన్నా యిప్పందే, యాణ్ణించి ఒచ్చిందో, ఫెటీమని కాంతం ఈపుమీన పడ్డది రత్తయ్య సెయ్యి—ఒల్లు సలపరించి, అవ్వాయి సువ్వకుమల్లే ఒకపేదూకు దూకాడు, సుండోల్ల కుక్కలాగ యాడ మరుగుంటే ఆడకి.

యీపు సురసురమంటుండా, తెలవక తను దూకిన దూకుడుకు, సుబ్బమ్మ గేదపడ్డకుమల్లె బెదిరిసేసిన యటకారానికి, నవ్వకు రొప్పుతుండ పొట్ట తట్టుకో లేకపోయింది కాంతానికి, యీపు రుద్దుకుంటుండా.

తపీమని పిడత పగిల్నట్టు జరిగిన యీ యవారమంతా, తంబంసాటుకు సేరి సూత్తుండ రత్తి, కాంతం ఎటు లగెత్తిందీ తెలవక, పిల్లికూనాలె సీకట్లో తవుల్లాడ్తా, గొడ్డసావిడి మొత్తకాడి కొచ్చేతలికి—మరింత పగల బడ్డాడు రత్తిని సూసి కాంతం. తనూ నవ్వాపుకోలేక, దబుక్కున నోటికి సెయ్యడ్డం పెట్టుకుని 'వుప్ వుప్' అంటా, పొర్లాడుతా యిరగబడ్డది, కాంతంతోపాటు రత్తికూడా.

'అదేందిరా —యిహ్హ, యిహ్హ, యిహ్హ—సుబ్బమ్మ మీన—యిహ్హ—అత్తా యిరుసుకు పడ్డావూ? యిహ్హీ—'

'హి, హి, హి, బలే, హి హి, పొసుపంతా నెత్తినబోసుకుని—యిక్-ఒకా టాడింది సూసుకో! యిక్ —'

'రత్తియబాబాయిరాటం నే సూత్తు నేవుండా—ఇప్-ఇప్—యీపుమీన-టట్-ట-టపాకాయ-' మళ్లీ పగలపడ్డది రత్తినోటికి సెయి సాటుసేసుకుని.

కాంతానికి ఒకపాలి యిప్పుడుగా దెబ్బసురుకు సురసుర మరింత పైకి లెగిసింది. రత్తి యిందాకటాల్నుంచి ఆ పగలబట్టం తను తిన్న దెబ్బకని తెలుసుకున్నాక బిగుసుకు పొయ్యాడు, బాద మరికా తెక్కువై.

'ఎంతుకమ్మా అంతనవ్వు? నాకేం తగల్లా దెబ్బ.'

'వూహో, హా, హా—వుత్తి మీద దుత్త పగిల్నత్తు పలుగుతె-యింకా-యిహి-యిహి—'

'ఎంతుకమ్మా అత్తా పడి కొత్తుకుంతావూ? పాపం కల్లుసల్లగా వుండై కావల్నా?'

'అది కాదురా, కీసుపిత్తాలె అత్తా లగెత్తుతే-యిహి-వుప్—'

'నీకు కాలా శాత్తి? ఆనాడు సాతుగా వులవగుగ్గిలు బొక్కుతుంతే—మావ సూసి—సెవులు పిండుతుంతే—కీసు కీసు మంతా ఎగిర్తివే లబ్బరి బొమ్మాలె! ఆ తిమ్మరి తిమ్మరి ఏకాడికి వదలకపాయనే!'

'వొప్పుడమ్మా?'

'ఒప్పుడా! తెలవదేం, పాపం? దూడకుమల్లే గుగ్గిలు తింతం ఏందే, ఈపా లాపడు తోలు తీత్తా, అన్నా అప్పుడు మావా?'

(మెటికిలిరుత్తా) 'పానీలే, పాపం నీకడుపు సల్లపరిందిగా! పానీలే—ఈపు

రుద్దుకుంటా.'

'నేనేం రుద్దుకోటంలా! మొదలు నాతో తంబాలా టెందు కాదా?'

'ఆత్తే మటుకు సుబ్బమ్మమీన పడమన్నా రెత్తా?'

'నే నేం పల్లా. పాపం సెప్పనన్నా సెప్పలా, ఆ డొత్తుండాదని సూత్తా నుంచునీ!'

'ఎత్తాగయ్యా? మొదులు-యిహ్హి-'

'యిక్ యిక్ మంతా ఎందుకత్తా పడిసత్తావూ? వుండు సెప్తా నీ పని! ఈపాలి రమ్మనవూ? 'దారా ఆరుకుందాం' అని కోతల్లే! అప్పుడు! నా దెగ్గిర పెక్కిరాలుండై నీకు పెత్తన్లే!'

'యాడియిరా! ఎవు రిచ్చార్రా?—పానీలే.'

'పానీగాక రమ్మన్నా రమ్మాయిగార్ని, కిసకిసమంతా యికిలిత్తా?'

'పానీలేరా. ఎవురిచ్చార్రా సెప్పమంతేనూ! ఈపాలి నవ్వనుగా పానీతె, నా కెవురూ పెత్తరు.'

'అబ్బో! ఏం నంగనాసివే! నువు నా కెప్పరైనా పెత్తా?'

'పెత్తలేదయ్యా? వుండు నే బూరి తెచ్చుకుని నీ కింతన్నా పెత్తానేమో సూడు!'

'ఆఁ, యిత్తారు పో గెరిటి తీసుకుని.'

'ఫా ఆతలికి! సూడమ్మా ఎత్తా ఒత్తున్నాడో యనకమాలె! అయ్యో సక్కదనం!'

'కామత్తే ఒత్తుండా.'

'ఎవురు పెత్తర్లే ఆసి పర్తుండావు గాని!'

'చెరిచొగం.'

'ఏందీ?'

'కాత్తె, కాత్తె.'

'అనుకుంతుండు, నాకేం?'

'సక్కదనం—'

'ఆఁ—!'

'నాత్తి—అయ్యో—'

తవుల్లాడుకునేతలికి ఎటు లగెత్తిందో, బాగా గిచ్చి—'సిలిపిముండ, అను గుద్ది రానీ!'

* * *

పెళ్లి పందిట్లో అడావుడి ఎక్కువైపోతుండది. ఆ సుట్టాల జనం అటూ యిటూ తిరుగాడ్తుంటే, సన్నాయి కర్రాయిన, 'సూడు పిన్నమ్మా' పాట మా లయగా ఇసుర్తుండాడు ఏలుముడి డోలాయిన వుసారిత్తుంటె. బాకా లూదే అయిన పార్వతమ్మ గరగరమంటా ఆ పడ్డప్పుడల్లా, మడిసికి వూపిరి పోతున్నట్టు, గొట్టం ఆ ఏపులకు బారుసేసి, గీంకారం పెట్టిత్తుండాడు పోలీసాడి తుపాకిమల్లె వుండ ఆ పొడుగాంటి బాకాతో. పెళ్లారు తరలిరాను కాత్తె పొద్దుపోయినప్పటికి సంటిపిల్లకు పక్కలు ఆడీడ యింకా సరదకుండానే జరిగిపోతుంటమే కాకుండా, పెల్లి పెదేశాన్నంతా కలకల్లాడిత్తా గేసునైటు దీపాలముంగల రంగురంగు శాపలాలె తిరుగాడుతుండారు పెల్లికొచ్చిన ఆరీరు.

బుగ్గ మీసాల రత్తయ్య పైపెత్తందారీ సేసినంతమటుకు సేసి, అప్పుడే కాత్తెసెయి తెరిపిసేసుక, 'యిస్' మనుకుంటా అట్టా ఓ మూలగా పందిరి తంబం కింద ముద్దానించాడో లేదో-రత్తి ఎటుపోయిందాని మూలగా వుండ ఆ తంబాన్నే ఎక్కిసూత్తుండ కాంతం. రత్తయ్య తంబంకాడికి రాటంసూసి ఒనుకుపుట్టి కల్లు తిరిగి జర్రున జారి తఫీమని, ఎత్తి పేడతట్ట బోల్లించినట్టు, రత్తయ్యమీన కువ్వకువ్వగా పడ్డాడు. యాడవో వడ్డబత్తాలు జారి నెత్తిన పడ్తున్నట్టయ్, అంత మడిసి ఆ వజాన దిమ్మరబోయి, కాత్తె తెప్పరిల్లి ఒల్లు దులుపుకుంటా ఎగిరిపడి సూసేతలికి వడ్డబత్తాలేడ కానరాకపోంగా, వూడే సన్నాయి కర్రాయినకు ఎక్కిల్లు పుట్టటం అట్టావుంచి, దారెబొయ్యే పేరంటా లెంకటసుబ్బమ్మ, కాలీ కిర్సనాయిల డబ్బాలబండి బోల్తాకొట్టినట్టు నవ్వులపెల్ల లూడ్తుంటే, కండవా దులుపుకుని సీదరించుకుంటా. 'తొండెదవ. ఆడే! సావగొడ్తును అందినట్టయితే' అనుకుంటా యవారం తోసేసుకు పొయ్యాడు రత్తయ్య ఆతల పనున్నట్టు.

కాంతాన్ని గిచ్చి లగెత్తికెల్లి రత్తికూసేపు అటీటు తారాడి అమ్మ నాయన సాయిలకు పోకుండా, ఓ మూలగదిలో కూసుండ పెల్లికూతురు బూసమ్మక్క కాడకు సల్లగా సేరింది, యిడిసేనిన పిల్లికూనకు మల్లే.

'యిదేం పెల్లెమ్మా! ఏ కాడికి తెవఁలకుండా!' అని సనుగుతుండది—బూసమ్మ ఒంరిగా సిరాకు పడ్తా.

'అక్కక్కా, ఏఁవన్నా తింతానికి పెత్తవే?' అఁది రత్తి ముద్దుల కుడుత్తా.

యిదేం పిల్లమ్మా దీని కెప్పుడు నోటి దూలేను! ఓపక్క పెల్లేందని గాబరాపుట్టి సత్తంతేను?

'మరెంతుకమ్మా సేసుకోతం ?'

'పాయే, నీదంతా ఓ పిల్ల సొద! గాబరాగా వుండ దేట్టా మరీ ?'

'ఎంతుకమ్మా గాబరా ?'

'పా ఆతలికి, యిసారించచ్చావుగాని, మొదులే బయంగా ఉందినాకు.'

'ఎంతుకమ్మా అంత బయం? నా మొగుడయ్య బాగుంతాడని సెప్పుకుంతుంతివే అందర్తో ?'

'నాసంగ తెరగవురత్తోయ్! ఫో. ఎల్లి ఆ కోతి కాంతాయికాడకూసో.'

'నీ మొగుడే కోతి. నన్నంతే అసలు పణ్ణునేను—'

'ఓలమ్మో! దీసి కెంతభిమానంవే! యిగముందు మమ్మల్ని బతకనిచ్చుద్దా! ఎంతన కేసుకు రాటం !'

'సాల్లే బుత్తబొమ్మాలె సింగారించుక్కూకున్నావుగాని అవుద్దిలే పెల్లి'

'రత్తోయ్, నా సంగతెరగవ్, పా ఆతలికి.'

'నాకు బూరి పెత్తు!'

'నే నీదేం కువ్వేసుక్కూసోలా బూరిలు, అమ్మసూత్తే సంపుద్ది.'

'అం, యాడో వుండై, నాకు పెత్తూ!'

'అన్నీ యిప్పుడే కాజేత్తుండాంవని నరకర్రూ, తెలుత్తే!'

'ఎత్తా తెలుసుద్దమ్మా, నే ఎవుర్తో సెప్పనుగా. అసలేదమ్మా వుందీ ?'

'యీడే వున్నాయ్‌గాని, ఎవిర్తోన్నా సెప్పావా, సీలుత్తా'

'యీడపెత్తుకుని అన్నీ తింతూ కూసున్నా, యింకా బయం దేనికమ్మా ? నాకు ఓతి, రెండు, అన్ని పెత్తు'

'అరవమాకే! సీలుత్తా.'

'ఇంకోతి-ఆ ఒక్కతి సాలే!'

'నువ్వేడ దాపరించావే, కప్పలాగ! యాడన్నా సాటున తిను. సంపుతా తెలిసిందంతే.'

బూర్లను పరికిణీసివర్న బద్రంగా సుట్టి, పైకిలాగి బొడ్డోదోపుకుని, వోనీ పైకిలాగి, మొగం గాబంత్తై బయటపడ్డది రత్తి ఒళ్ళు కులికించుకుంటా.

'యీన అవుపించాడా, యీ నవుపించాడా' అంటూ కనకయ్య కోసం, నంటిల్లంతా దేవులాడి గొంతున రవ్వబలుకుతా ఒత్తుండ పార్వతమ్మ, రత్తి ఆత్ర పెవారం సూసి, 'ఓసి నీయిల్లు నేలగట్టా! యీ సాయిల్ని దేనికే తిరుగుతుండావూ? ఆ కాంతాయి ఏడీ? ఆ రత్తయ్య మరిదిమీన పందిరి తంటం

మీన్నుంచి దూకాడంట! పందిరిమీన వాడికేం పనొచ్చిందో! యిదేం పిల్లలు! పెళ్లోరొచ్చి 'యీ పిల్లలేందీ' యీ యవారమేందీ అంటా నవ్విపోరూ? మొదు లీయన కాన్రానందే! యాడ సుట్ట కాలుత్తూవుండ మడిసికి ఆడనే సరిపోతుండె! బానే వుందీ యవారం. యీడేం చేత్తూండావే నువ్వూ? ఆ పరికినీ పైకి దోపుకోటం ఏందీ! అకల్లకాటికేందీ! ఏందీ అవతారం? ఏదీ యిట్రా, కొత్తపరికినీ అట్టా పాడుచేత్తుండావు—అతల పనుంపే—'

'వత్తానుండే! కాల్లకడ్డం పత్తుంతే పైకి దోపుకున్నా! వత్తాలేనూ పా.'

'ఏం అడ్డం పడదు వూడదియ్యి ముందు. అసియ్యంగా ఓరన్నా సూత్తే ఏటనుకుంటారూ? తియ్యి ముందు—నువ్వూ—'

'తీత్తా వుండే—'

'బొడ్డో ఏటవుందే, సేతు లాడ పెట్టుకుంటావూ? ఏది సూజ్జీ?'

'సూపిత్తానుండే—మరే—ఒద్దన్న కొద్ది బూరిలు పెట్టిందే అది—'

'బూరిలేందీ! నీ కెవురు పెట్టారు?'

ఈ జాతరంతా తలుపుసాట్నుంచి యింటుండ పెల్లికూతురు బూసమ్మ తల బయిటికి పెట్టి గుడ్లురుంవుతా 'సంపుతా'నని సయిగసేసింది రత్తికి.

'అదుగోనే—సూడమ్మా సంపుతాని ఎత్తా బెదిరిత్తుండదో!'

పార్వతమ్మ అటు తల మలిపిందో లేదో, సందు దొరికిందే సాలని గొడ్డ సాయి దేపుకు లగెత్తింది రత్తి రొప్పుకుంటా.

పెల్లని పాతసాంవా నంతా గొడ్డసాయిట్లో ఏసి గొడ్డను యింకో సోటికి తోలటంతో కాత్తె కాలీగా వుంది సావిడి.

రత్తి లోపలకు సేరి తంబంకాడ కూసేపు కూకుందాంవని సీకట్లో తపు ల్లాడ్డా—రత్తయ్యా మీన కుత్తీపట్టొచ్చి, సా పోటి సంపాయించి కూసునాలోసిత్తావుండ కాంతంమీన గబాల్నపడ్డది 'కీక్' మంటా.

'పానం తీశావు కదంటె! ఎవురో అనుకుని పీసుపీసుమంది పానం!'

'నువ్వే నంతరా, కాంతం—' ఆ పడ్డ బయానికి గబాల్న కాంతాన్ని వాటేసు కుంది ఎగరొప్పుతా.

కూసేపుటికి ఓరికోరికి జరిగినవి యిద్దరూ సెప్పుకుండారు ఇంతింతగా.

'యియిగోన్రా, బూరిలు. ఇద్దరం తిందాం సక్కగా యీడ కూసుని.'

'అబ్బ! యాడియే?'

'సూశా, సూశామ్మా, అన్నిలాక్కుంతా! అంతుకునే—'

'యిందాక గిల్లీ!'

'మరి నన్నెందుకమ్మా, సక్కందాన్నని, నాత్రినని అంటం? సూడమ్మా యింకా పాపం అనీ!'

'మరెందుకమ్మా అత్తా ఎగతాలి సేసిందీ?'

'నన్నూ అంటివిగా సరిపోలా! ఎంతుకమ్మా అంతకోపం! పానీలేరా.'

'లేదు లేయే, మనం మనం ఒకటిగా.'

'నువు మంచోడివిరా, కాంతం! వూఁ, అవున్రా!'

'నువుసుతుకు కాదమ్మా? యింకా నువు బాగుంతావు కూడా.'

'పానీలేరా నీదంతా బడాయిగాని నువుమతుకు బాగుంద పెత్తా?'

'మా రత్తి!'

'మా కాంతం!'

'యింకా ఎప్పుడమ్మా బూరిలు తినేదీ?'

బూరిలు తిన్నారు. రత్తి సాయిడిపక్కనుండ దొడ్లోకెల్లి బాయికాడ సెంబుతో నీలుతెచ్చింది సాటుగా, ఆ నీలు యిద్దరూ తాగారు.

'నే నీణ్ణే పడుకుంతా కూసేపు. లేకుంతే రత్తయమాఁవ సంపుతాడు' అన్నాడు కాంతం.

'అమ్మ సంపుద్ది, నేనూ నీ కాడనే పడుకుంతా' అంది రత్తి.

'నువు మంచిదానివే, రత్తీ!' అన్నాడు కాంతం.

'పానీలేరా' అంది రత్తి.

'నాత్రి' అన్నాడు కాంతం.

'నాకు కోపం వచ్చుద్ది' అంది రత్తి.

'యిద్దురం ఆమకుని పండుకుందాం' అన్నాడు కాంతం.

'పానీలేరా' అంది రత్తి.

'నాత్రి—' గొనిగాడు కాంతం.

'కాం—' గొణిగింది రత్తి.

'.........'

'పానీలేరా—' మూలిగింది రత్తి.

నిదర పొయ్యారు తా మేడుంది తెలవకుండా. ఆల్లకు ఏ బాకాలు, సన్నాయికర్రలు యినపట్లా. ఎప్పటికి లెగుత్తారో! కాంతం గుడ్డల్నిండా పొసుపు. రత్తిగుడ్డల్నిండా పొసుపు. నిదర పొయ్యారు.

*